# ఆదికాండము 39 వ అధ్యాయము

## పోతీఫరు యోసేపును కొని పరిచర్యకు నియమించుట

యోసేపును ఐగుప్తునకు తీసికొని వచ్చినప్పుడు ఫరో యొక్క ఉద్యోగస్థుడును రాజసంరక్షక సేనాధిపతియునైన పోతీఫరను నొక ఐగుప్తీయుడు, అక్కడికి అతని తీసికొని వచ్చిన ఇష్మాయేలీయుల యొద్ద నతని కొనెను. 2 యెహోవా యోసేపునకు తోడైయుండెను గనుక అతడు వర్ధిల్లుచు తన యజమానుడగు ఆ ఐగుప్తీయుని యింట నుండెను. 3 యెహోవా అతనికి తోడైయుండెననియు, అతడు చేసిన దంతయు అతని చేతిలో యెహోవా సఫలము చేసెననియు అతని యజమానుడు చూచినప్పుడు 4 యోసేపు మీద అతనికి కటాక్షము కలిగెను గనుక అతని యొద్ద పరిచర్య చేయువాడాయెను. మరియు అతడు తన యింటిమీద విచారణకర్తగా అతని నియమించి తనకు 5 కలిగినదంతయు అతనిచేతి కప్పగించెను. 5 అతడు తన యింటిమీదను తనకు కలిగినదంతటిమీదను అతని విచారణకర్తగా నియమించిన కాలము మొదలుకొని యెహోవా యోసేపు నిమిత్తము ఆ ఐగుప్తీయుని యింటిని ఆశీర్వదించెను. యెహోవా ఆశీర్వాదము ఇంటిలో నేమి పొలములో నేమి అతనికి కలిగిన సమస్తముమీదను ఉండెను. 6అతడు తనకు కలిగినదంతయు యోసేపుచేతి కప్పగించి, తాను ఆహారము తినుటతప్ప తనకేమి ఉన్నదో ఏమి లేదో విచారించినవాడు కాడు.యోసేపు రూపవంతుడును సుందరుడునై యుండెను.

**Chapter 39:*Joseph preferred by Potiphar*** 39:1 And Joseph was brought down to Egypt; and Potiphar, an officer of Pharaoh, captain of the guard, an Egyptian, bought him of the hands of the Ishmeelites, which had brought him down thither. 39:2 And the LORD was with Joseph, and he was a prosperous man; and he was in the house of his master the Egyptian. 39:3 And his master saw that the LORD *was* with him, and that the LORD made all *that* he did to prosper in his hand. 39:4 And Joseph found grace in his sight, and he served him: and he made him overseer over his house, and all that he had he put into his hand. 39:5 And it came to pass from the time *that* he had made him overseer in his house, and over all that he had, that the LORD blessed the Egyptian's house for Joseph's sake; and the blessing of the LORD was upon all that he had in the house, and in the field. 39:6 And he left all that he had in Joseph's hand; and he knew not ought he had, save the bread which he did eat. And Joseph was *a* goodly *person,* and well favoured**.**

## యజమానుని భార్య కోరికను నిరాకరించిన యోసేపు

7 అటు తరువాత అతని యజమానుని భార్య యోసేపు మీద కన్నువేసి-తనతో శయనించుమని చెప్పెను 8 అయితే అతడు ఒప్పక-నా యజమానుడు తనకు కలిగినదంతయు నా చేతికప్పగించెను గదా, నా వశమున తన యింటిలో ఏమి ఉన్నదో అతడెరుగడు; ఈ యింటిలో నాకంటె పైవాడు ఎవడును లేడు. 9 నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నాకప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపముకట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను. 10 దినదినము ఆమె యోసేపుతో మాటలాడుచుండెను గాని అతడు ఆమెతో శయనించుటకైనను ఆమెతో నుండుటకైనను ఆమె మాట విన్నవాడు కాడు. 11 అట్లుండగా ఒకనాడు అతడు తన పనిమీద ఇంటిలోపలికి వెళ్లినప్పుడు ఇంటి మనుష్యులలో ఎవరును అక్కడ లేరు. 12 అప్పుడామె అతని వస్త్రము పట్టుకొని తనతో శయనింపుమని చెప్పగా అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెను.

***Joseph resists temptation.*** 39:7 And it came to pass after these things, that his master's wife cast her eyes upon Joseph; and she said, Lie with me. 39:8 But he refused, and said unto his master's wife, Behold, my master wotteth not what *is* with me in the house, and he hath committed all that he hath to my hand; 39:9 *There is* none greater in this house than I; neither hath he kept back any thing from me but thee, because thou *art* his wife: how then can I do this great wickedness, and sin against God? 39:10 And it came to pass, as she spake to Joseph day by day, that he hearkened not unto her, to lie by her, *or* to be with her. 39:11 And it came to pass about this time, that *Joseph* went into the house to do his business; and *there was* none of the men of the house there within. 39:12 And she caught him by his garment, saying, Lie with me: and he left his garment in her hand, and fled, and got him out.

## కోరికను నిరాకరించినందుకాతనిపై అబద్ద నేరారోపణ

13 అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచి తప్పించుకొనిపోవుట ఆమె చూచినప్పుడు 14 తన యింటి మనుష్యులను పిలిచి-చూడుడి, అతడు మనలను ఎగతాలి చేయుటకు ఒక హెబ్రీయుని మనయొద్దకు తెచ్చియున్నాడు. నాతో శయనింపవలెనని వీడు నాయొద్దకు రాగా నేను పెద్దకేక వేసితిని.15 నేను బిగ్గరగా కేకవేయుట వాడు విని నా దగ్గర తన వస్త్రమును విడిచిపెట్టి తప్పించుకొని

బయటికి పారిపోయెనని వారితోచెప్పి 16 అతని యజమానుడు ఇంటికి వచ్చువరకు అతని వస్త్రము తనదగ్గర ఉంచుకొనెను.
17 అప్పుడామె తన భర్తతో ఈ మాటలచొప్పున చెప్పెను- నీవు మనయొద్దకు తెచ్చిన ఆ హెబ్రీదాసుడు నన్ను ఎగతాళి చేయుటకు
నాయొద్దకు వచ్చెను. 18 నేను బిగ్గరగా కేకవేసినప్పుడు వాడు తనవస్త్రము నా దగ్గర విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెననెను.

***Joseph is falsely accused by his mistress.*** 39:13 And it came to pass, when she saw that he had left his garment in her hand, and was fled forth, 39:14 That she called unto the men of her house, and spake unto them, saying, See, he hath brought in an Hebrew unto us to mock us; he came in unto me to lie with me, and I cried with a loud voice: 39:15 And it came to pass, when he heard that I lifted up my voice and cried, that he left his garment with me, and fled, and got him out. 39:16 And she laid up his garment by her, until his lord came home. 39:17 And she spake unto him according to these words, saying, The Hebrew servant, which thou hast brought unto us, came in unto me to mock me: 39:18 And it came to pass, as I lifted up my voice and cried, that he left his garment with me, and fled out.

## రాజు ఖైదీలు బంధింపబడు చెరసాలకు యోసేపు

19 కాబట్టి అతని యజమానుడు-ఇట్లు నీ దాసుడు నన్ను చేసెనని తన భార్య తనతో చెప్పిన మాటలు విన్నప్పుడు కోపముతో
మండిపడి 20 అతనిని పట్టుకొని రాజు ఖైదీలు బంధింపబడు చెరసాలలో వేయించెను. అతడక్కడ చెరసాలలో ఉండెను. 21 అయితే
యెహోవా యోసేపునకు తోడైయుండి, అతనియందు కనికరపడి అతని మీద ఆ చెరసాలయొక్క అధిపతికి కటాక్షము కలుగునట్లు
చేసెను. 22 చెరసాల అధిపతి ఆ చెరసాలలోనున్న ఖైదీల నందరిని యోసేపు చేతికప్పగించెను. వారక్కడ ఏమిచేసిరో అదంతయు
అతడే చేయించు వాడు. 23 యెహోవా అతనికి తోడైయుండెను గనుక ఆ చెరసాల అధిపతి అతని చేతికి అప్పగింపబడిన దేనిగూర్చియు
విచారణచేయక యుండెను. అతడు చేయునది యావత్తు యెహోవా సఫలమగునట్లు చేసెను.

***He is cast into prison, God is with him there.*** 39:19 And it came to pass, when his master heard the words of his wife, which she spake unto him, saying, After this manner did thy servant to me; that his wrath was kindled. 39:20 And Joseph's master took him, and put him into the prison, a place where the king's prisoners *were* bound: and he was there in the prison. 39:21 But the LORD was with Joseph, and shewed him mercy, and gave him favour in the sight of the keeper of the prison. 39:22 And the keeper of the prison committed to Joseph's hand all the prisoners that *were* in the prison; and whatsoever they did there, he was the doer *of it*. 39:23 The keeper of the prison looked not to any thing *that was* under his hand; because the LORD was with him, and *that* which he did, the LORD made *it* to prosper.